

చదలవాడ కృష్ణమూర్తి కుమార్తె సుమలత, శ్రీనివాస నాయుడు వివాహ మహోత్సవంలో – ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డి, పెండ్లి కుమారుడి తల్లిదండ్రులు, కృష్ణమూర్తి, సినీ నటులు చిరంజీవి, కృష్ణ తదితరులు. వీరి వివాహం 13 తేది తిరుపతిలో వైభవంగా జరిగింది.

జిల్లావార్తలు

# కాపులు చేసిన తప్పుకు ఊరంతటి కడుపు మాడ్చాలా?

కంచె చేను మేసిన చందానున్నట్లుంది ఇస్కపల్లి సారా సంగతి వింటుంటే; తీర ప్రాంతాల లోని మత్స్యకారులు విపరీతంగా సారా సేవిస్తారన్నది జగద్విదిత. సారా వ్యతిరేకవుద్యమ ఫలితంగా ఆ పాళెంలలో కూడా ఇటీవల మార్పు కనబడుతున్నది. అటువంటి మార్పు తమ పాళెంలో కన్పడకూడదని పట్టుబట్టారు ఏమోగాని ఇస్కపల్లి సర్పంచ్ పాళెం ప్రక్కనే తన అనుచరులచేత ఒకబ్రాండీ షాపు పెట్టించేశారట. సారాకు మొహం వాచిన కాపులు ఆ షాపు ముందే తిష్టవేశారు. పాళెంలో ఒక వర్గం లాభ పడడం చూసి మరో వర్గం ఓర్వలేక పొయ్యింది. కప్పరాళ్ల తిప్పలో జోరుగా హుషారుగా నాటు సారా తయారు చేస్తున్న వారితో ప్రత్యేక ఒప్పందం [illegible] రోజుకు నాలుగు బస్తాల [illegible] తెప్పించి అమ్మడం మొదలు పెట్టారటవారు. ఈ విషయం ఆనోట, ఆనోట చేరి చివరికి రెవిన్యూ వారి చెవికి సోకింది. ఎమ్మార్వో గారు విషయం పరిశీలించి పాళెం వాళ్లను దారికి దారికి తేవాలన్న నెపంతో మొత్తం ఇస్కపల్లి గ్రామానికే రేషన్ కట్ చేసిపారేశాడట. దీనివల్ల పాళెంతో సంబంధం లేని వూరిలోని బీదాబిక్కి నానా యాతనలు పడుతున్నారు. పది మందికి చెప్పవలసిన వారే తప్పు చేసినపుడు అధికార్లు ఎలాగోలా అతడ్ని మందలించి షాపు తీసి వేయించేందుకు ప్రయత్నించి వుంటే బాగుండేది. కాపుల మార్పుకోసం మొత్తం వూరి ప్రజల కడుపు మాడ్చడం ఏమి బాగుంటుందో అధికార్లు ఆలోచించాలి.

## రాపూరులో పిచ్చి కుక్కల బెడద


రాపూరులో ఇటీవల పిచ్చి కుక్కల బెడద ఎక్కువై పోయింది. గత వారం రోజులుగా ఈ కుక్కలు దారివెళ్లే 40 మందిని కసి తీరా కరచి పారేసాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో కుక్క కాటుకు వాక్సిన్ లేక పోవడంతో బీద బిక్కి జనం పాట్లు వర్ణనాతీతం. ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకోను స్తోమతలేని వారు ఆకుల, అలముల చికిత్సతో సరిబెట్టు కొంటున్నారు. కుక్కలను పట్టించాల్సిన బాధ్యత పంచాయితీది. వారు విఫలమయ్యారు. కరచి కక్ష తీర్చుకొంటున్న వీటిని లామైనా పూనుకొని చంపలేని ప్రజలను చూస్తుంటె జాలి వేస్తుంది

## రాజీవ్ లేని లోటు ఎవరూ పూడ్చలేరు

మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని 20 తేది కావలిలో టౌన్ కాంగ్రెస్ కమిటి, యునైటెడ్ కమ్యూనిస్ట్ పార్టీ కమిటీ సంయుక్తంగా ఘనంగా జరిపాయి. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో జవహర్ భారతి కళాశాల ప్రిన్సిపల్ రత్న జోసఫ్ ప్రసంగిస్తూ- శ్రీ రాజీవ్ గాంధీ లేని లోటు ఎవరూ పూడ్చలేరన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలకు ప్రాణాన్ని ధారబోసిన మహనీయుడాయన; ఆయన బలిదానం విలువ ప్రస్తుతానికి అర్థం కాకపోయినా కొన్ని సంవత్సరాల తరువాత ఆ విలువ తెలుస్తుంది. దేశాన్ని ప్రగతి పథాన తీసుకు పోయేందుకు ఆయన చేసిన కృషి మరవరానిదన్నారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ గ్రంధి యానాది శెట్టి అధ్యక్షత వహించిన ఈ సభలో ఆర్. సుందర రావు, తిరుపాల్, వి.వి. నరసింహా చార్యులు తదితరులు పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్ బాల్వి చివరన వందన సమర్పణ చేశారు.

## రోడ్డు వేసేందుకు ముహూర్తం కుదరలేదు

ప్రభుత్వం బిట్లు, బిట్లుగా ఆర్ అండ్‌బి రోడ్ల నిర్మాణానికి కాంట్రాక్ట్ ఇచ్చే ప్రక్రియ వల్ల పని పూర్తవ్వడం అటుంచితే, కాంట్రాక్టర్ల మధ్యసమన్వయం లోపించి ఎక్కడి పనులు అక్కడ నిలిచి పోవడం




# కొరతల నిలయం కావలి ఆసుపత్రి

మునిసిపల్ పరిధితో పాటు డివిజన్ లోని పలు గ్రామాల నుండి వచ్చే రోగులకు వైద్యం చేయ వలసిన కావలి ప్రభుత్వాసుపత్రిలో పలు సౌకర్యాలు లోపించి వున్నాయి. శుభ్రత, మందుల కొరత సంగతి చెప్పనవసరంలేదు. ఆసుపత్రి ఆవరణలో వున్న బావిలో నీరు ఎండిపోవడంతో రోగులు పడే పాట్లు చెప్పనలవి కాదు. ఇక్కడికి వచ్చే వారి రోగ నిర్థారణకు కనీస పాటి అవసరమైన ఎక్స్ రే ప్లాంట్ చెడిపోయి నెలలు గడుస్తున్నా పట్టించు కొనే నాధుడు లేడు. దీనివల్ల ప్రైవేట్ ఎక్స్‌రే హోమ్‌లను ఆశ్రయించాల్సి వస్తుంది. ఇటీవల ఆసుపత్రికి కొత్త డాక్టర్ వచ్చారు. ఆయన సౌకర్యాల కొరత పై శ్రద్ధ వుంచి, వాటిని రూపు మాప గలిగితే ప్రజలకు మేలు చేసిన వారవుతారు.

## జీతాలు లేని మునిసిపల్ వుద్యోగులు

కావలి మునిసిపల్ వుద్యోగులు కూడా నెలల తరబడి జీతాలు లేక అల్లాడి పోతున్నారు. మునిసిపాలిటీ పరిధిలో పన్నులు వసూలు చేసి వాటినే జీతాల గ్రాంటుగా వుపయోగించు కోమన్న ప్రభుత్వ వుత్తర్వుల వల్ల ఈ స్థితి దాపురించింది. ఆదాయం అంతంత మాత్రమే అయిన కావలి మునిసిపాలిటీలో వసూలయ్యే మొత్తం ప్రజా సంక్షేమం కార్యక్రమాలతో పాటు సిబ్బంది జీతాలకు చాలదు. ప్రభుత్వ జి.వో. విషయమై 91 డిసెంబర్‌లో మునిసిపల్ వుద్యోగులు ఆందోళన చేస్తే ప్రభుత్వం నిబంధనను సడలిస్తా మన్నది గాని తరువాత పట్టించు కోవడమే మాని వేసిందట. అందువల్లే మునిసిపల్ వుద్యోగులు తిరిగి సెప్టెంబర్ 16 తేది నుండి సమ్మెకు ఉద్యుక్తుల వుతున్నారు. దానిలో భాగంగా 25 తేది నుంచి నల్లబాడ్జీలు ధరించి విధులకు హాజరై విరసన తెలుపుతున్నారు. మునిసిపాలిటీలో అన్ని తరగతుల వుద్యోగుల సంఘాలూ సమ్మెకు పిలుపు నివ్వడం వల్ల ప్రజారోగ్య పరిస్థితులు క్షీణించవచ్చు. ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకోక పోతే పరిస్థితులు ఎలా వుంటాయో చెప్పడం కష్టం.



# చెన్నా, వైఎస్ వర్గాలకు ప్రాతినిధ్యం?

మేరకు తెలంగాణా ప్రాంతానికి చెందిన సంతోష్ రెడ్డి, నరసింహా రెడ్డి, సమర సింహా రెడ్డిలను మంత్రి వర్గం నుంచి తొలగించే అవకాశముంది. అలాగే తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కుడిపూడి ప్రభాకర రావు, సిహెచ్ మోహనరావులకు కూడా ఉద్వాసన చెబుతారట. గుంటూరు జిల్లాకు చెందిన మహమ్మద్ జానీని కూడా మంత్రి వర్గం నుంచి బయటకు పంపే అవకాశ ముంది. కాగా పై మంత్రుల్లో సమరసింహా రెడ్డి

**ఉద్వాసన:**
సంతోష్‌రెడ్డి
నరసింహారెడ్డి
కుడిపూడి
మోహనరావు
మహమ్మద్ జాని

**అవకాశం:**
డిఎల్ రవీంద్రరెడ్డి
సంగీతం
లక్ష్మీదేవి
శశిధర్‌రెడ్డి
జగన్మోహనరావు

సమర్థతను దృష్టిలో పెట్టుకొని మంత్రి వర్గంలో కొనసాగ నివ్వాలన్న సూచనలు అందుతున్నాయి. అయితే మహబూబ్ నగర్ జిల్లా నుంచి బి.సి.లకు చెందిన చిత్రరంజన్‌ను మంత్రి వర్గంలో తీసుకునే పక్షంలో సమరసింహా రెడ్డి 'బెట్' కాక తప్పదంటున్నారు.

ఈసారి జరిగే చేర్పుల్లో ప్రధానంగా వై.ఎస్. రాజశేఖర రెడ్డి, మర్రి చెన్నారెడ్డి వర్గీయులకు ప్రాతినిధ్యం కల్పిస్తారు. రాజశేఖర రెడ్డి గ్రూపుకు సంబంధించి కడప నుంచి డి.ఎల్. రవీంద్రా రెడ్డి, అనంతపూర్ జిల్లా నుంచి శ్రీమతి లక్ష్మీదేవి, తూర్పు గోదావరి జిల్లా నుంచి సంగీతం వెంకట రెడ్డిలకు ఖాయంగా మంత్రి పదవులు దక్కుతా యంటున్నారు. అలాగే చెన్నారెడ్డి కుమారుడు మర్రి శశిధర్ రెడ్డి పేరు ఖరారైందని తెలుస్తోంది. గుంటూరు జిల్లాకు చెందిన మహమ్మద్ జానీని తొలగించి కృష్ణాజిల్లా విజయవాడకు చెందిన బేగ్‌ను మంత్రి వర్గంలోకి తీసుకుంటారట. ప్రస్తుత మంత్రి వర్గంలో శ్రీకాకుళం నుంచి చిత్తూరు జిల్లా వరకు 'రెడ్డి' కులస్తుడైన మంత్రి లేక పోవటంతో చిత్తూరు జిల్లాకు చెందిన కిరణ్ కుమార్ రెడ్డిని మంత్రి వర్గంలోకి తీసుకొని ఆ లోటును భర్తీ చేస్తారట. విజయనగరం జిల్లా నుంచి జగన్మోహన రావును మంత్రి వర్గంలో తీసుకుంటే 'కాపు'లకు ప్రాధాన్యం ఇచ్చిన ట్లుంటుందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. అయితే విజయనగరం నుంచి . ఇప్పటికే సాంబశివ రాజా మంత్రి వర్గంలో వున్నారు. మాజీ మంత్రి శ్రీ జనార్దన రెడ్డికి రామభక్తుడైన సాంబశివ రాజాను

## ముఖ్యమంత్రి
(మొదటి పేజీ తరువాత)

తొలగిస్తారా? లేక అదనంగా జగన్మోహన్ రావును తీసుకుంటారా? అన్నది వేచి చూడాల్సిందే. ఉత్తరాంధ్ర జిల్లాల నాయకుడు ఎంపీ ద్రోణంరాజు గ్రూపుకు చెందిన బాలరాజును కూడా మంత్రివర్గంలోకి తీసుకో వాలన్న ప్రతిపాదన ఉంది. బాలరాజు గిరిజనుడు కావటం వల్ల ముఖ్యమంత్రి అందుకు అంగీకరించ వచ్చు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కర్నూలు నుంచి ఆయన ప్రత్యర్థి కె.ఇ. కృష్ణమూర్తికి ఈసారి మంత్రిత్వం ఖాయమని అంటున్నారు. త్వరలో జరుగనున్న కర్నూలు లోక్‌సభ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కుమారుడు కె. ప్రకాష్ రెడ్డి పోటీ చేయనున్న దృష్ట్యా

## నెల్లూరుకు నో ఛాన్స్ - నేదురుమల్లి మాటే శిలాశాసనం!

కె.ఇ.ని మంత్రి వర్గంలోకి తీసుకుంటే 'విజయం' గ్యారంటీ కాబట్టి ముఖ్యమంత్రి పాత పగలను మరచి పోయి కె.ఇ.తో స్నేహ హస్తం కలపవచ్చు. నెల్లూరు జిల్లాలో పసల పెంచలయ్యకు ఢోకాలేదు. అయితే కావలి ఎమ్మెల్యే కలికి యానాదిరెడ్డి, సర్వేపల్లి ఎమ్ సి.వి. శేషారెడ్డి పేర్లను కూడా ముఖ్యమంత్రి పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. యానాదిరెడ్డి మాత్రం క్రమం తప్పకుండా ముఖ్యమంత్రిని కలుసుకుంటూ మంత్రిత్వం కావాలని పోరు పెడుతున్నారట. నెల్లూరు జిల్లాకు సంబంధించినంత వరకు మాజీ ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి మాటకే ముఖ్యమంత్రి విలువిస్తారు కాబట్టి 'ఫలితం' ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే. కానీ మంత్రి వర్గ విస్తరణలో సంఖ్య, కులాల వారీగా చూస్తే నెల్లూరు జిల్లాకు రెండో మంత్రిత్వం అనుమానాస్పదమే.

విజయ వక్కపొడి
రుచి అమోఘం - ధర స్వల్పం
వివాహాది శుభకార్యములకు 500గ్రా, 200గ్రాముల ప్యాకింగ్‌తో సరసమైన ధరలకు లభించును.
హెన్ మసాలా, హెన్ పరాగ్ హోల్‌సేల్‌గా రిటైల్‌గా లభించును.
విజయ వక్కపొడి
ట్రంకు రోడ్డు - నెల్లూరు. ఫోన్: 23372

National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్త
'ఎసీటీ' తో నాణ్యతకి సంబంధించిన
ప్రమాణంతో ... వున్న
మొదటి 'పేపర్ క్లాడ్' బ్యాటరీ నిప్పో
స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన
మట్సుషిట ఎలక్ట్రిక్– జపాన్ వారి
(నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స్
తయారీ దారులు) సాంకేతిక విధానంతో
తయారు చేయబడి, అత్యుత్తమంగా పనిచేస్తుంది.
... కాలం మన్నుతుంది.




National నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన
జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్
వారి సాంకేతిక విధానంతో
తయారు చేయబడింది.

# నవభారత నేతా - స్వాగతం!

# నవ్యభారత నిర్మాతా - సుస్వాగతం!!



నవభారత నిర్మాణానికి నవ్యరీతిలో శ్రమిస్తున్న

సమాజ సౌభాగ్యానికి అహరహం కృషి సల్పుతున్న

భారత ప్రధాని, అపర చాణక్యుడు, ఆంధ్రుల గర్వ కారకుడు

## శ్రీ పి.వి. నరసింహా రావు గారికి

స్వాగతం, సుస్వాగతం

మీ రాకతో పులకించి పోతున్నది నెల్లూరు నేల;

పరవశించి పోతున్నది నెల్లూరు ప్రజ!



పి. వసంత్ కుమార్ రెడ్డి

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,